క్లుప్తంగా

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



ఉండవెల్లి: స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప నామస్మరణాలతో మహాపడి పూజను నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామికి ఉదయాన్నే పంచామృతాభిషేకాలు నిర్వహించారు. విశేష పుష్పాలంకరణ చేసి, అష్టోత్తరాలు శరణుగోషాలతో మార్మోగించారు. సాయంత్రం సమయంలో 18 మెట్ల పడిని పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతికి, సుబ్రమణ్యేశ్వరునికి, మలికాపురోత్తమ దేవి మాతాకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పడిని వెలిగించి జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు దామోదర్ రెడ్డి, సూర్య కాంతారెడ్డి, శివ భక్తులు ఆంజనేయ శర్మ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు

అయిజ: మండలంలోని ఉత్తనూరులో గోపాల దాసులవారి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం గోపాలదాసుల వారికి వేదపండితులు వేదమంత్రాలు పటిస్తూ పూజలు నిర్వహించారు. అదేవిధంగా అగ్నిహోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

సహాయనిధిని వినియోగించుకోండి

అయిజ: సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవలని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శనివారం మండలంలోని బింగుదొడ్డిలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఉప్పరి నాగేష్‌కు రూ.40వేలు విలువ చేసే సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. అదేవిధంగా మండలంలోని వెంకటాపురంలో రజియాకు రూ.2లక్షల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు, గుడుదొడ్డి సర్పంచ్ హనుమంతురెడ్డి, టీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, తిమ్మన్న, సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంలో పాడి గేదె మృతి



ధరూరు: మండలంలోని ఉప్పేరులో విద్యుదాఘాతానికి గురై ఓ పాడి గేదె మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఉప్పరి బుచ్చన్న పాడి గేదెలను ఎప్పటిలాగే శనివారం మేతకు పొలం వద్దకు తీసుకెళ్లగా.. కిందకు వేలాడుతున్న విద్యుత్ తగలు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే గేదే మృతి చెందింది. గ్రామానికి చెందిన న్యాయవాది మల్లారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు. మృతి చెందిన గేదె విలువ రూ.90వేలు ఉంటుందని బాధితులు తెలిపారు. సదరు రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

అంజనేయస్వామి ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి

పెబ్బేరు: మండలంలోని పాతపల్లి శివారులో గల చింతలకుంట అంజనేయస్వామి ఆలయంలో ఆదివారం జరగనున్న ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శనివారం కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తాగునీటి వసతి, విద్యుత్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, మొక్కులు తీర్చుకోవడానికి క్యూ లైన్‌కు భారీకేడ్లు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంప్రదాయాలు పాటించాలి

మదనాపురం: మండలంలోని ద్వారకానగర్, కొన్నూరు పెద్దతండాలో శనివారం ఉత్తరాయణం, భోగి, సంక్రాంతి పండుగల విశిష్టతను త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోధసేవా సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ జ్ఞానభావంతో సంక్రాంతి జరుపుకోవాలని సూచించారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్లు రాసిన ఆధ్యాత్మిక 100 రకాల త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో బాలకృష్ణ, తిరుమలేశ్, శేఖర్‌రెడ్డి, మాసన్న, సింహ, మన్నెం, శాంత, సుజాత, అనిత, లక్ష్మి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.


మన్నాపురంలో..


ఉండవెల్లిలో ముగ్గులు వేస్తున్న మహిళ


కేటీదొడ్డిలో ముగ్గు వేస్తున్న యువతి


మల్దకల్‌లో..

సంక్రాంతి సంబురమొచ్చే..

జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం భోగి పండుగను పురస్కరించుకొని యువత భోగి మంటలు వేసి, కుటుంబ సభ్యులతో కలిసి వాటి చుట్టూ నృత్యాలు చేశారు. అనంతరం మహిళలు, యువతులు ఇళ్ల ఎదుట వేసిన రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో గ్రామాల్లో కొత్త కాంతులు కనిపించాయి. ఇళ్ల ముంగిట గంగిరెద్దుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తూ ఉల్లాసంగా గడిపారు. ఆదే విధంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గ్రామాల్లో చిన్నారులు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగులతో సుందరంగా అలంకరించిన ముగ్గులకు బహుమతులను ప్రదానం చేశారు.

సాక్షి, నెట్‌వర్క్


మల్దకల్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు


ధరూరులో..


గద్వాలలో..


అయిజలో ముగ్గు వేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి


శాంతినగర్‌లో..



చెన్నిపాడులో రంగులు వేస్తున్న మహిళలు


పెంచికలపాడులో..


ధరూరులో..


రాజోళిలో ముగ్గులు వేస్తున్న మహిళలు

నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి


లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

శాంతినగర్: వివిధ రకాల రోగాలతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుని ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న వారిని ఆదుకునేందుకే ముఖ్యమంత్రి సహాయనిధి ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. వడ్డేపల్లి మండలంలోని తనగలలోని ఇద్దరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన పబ్బ రాజుకు రూ.60వేలు, బసమ్మకు రూ.85వేల చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ కాశపోగు రాజు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, అలంపూర్ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, రవిరెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు, రాజు, పరమేష్‌గౌడ్, మాణిక్యం, వెంకటన్న పాల్గొన్నారు.

క్రీడలు జీవితంలో భాగం కావాలి

రాజోళి: క్రీడలు మన దైనందిన జీవితంలో భాగం కావాలని ఎమ్మెల్యే అబ్రహంఅన్నారు. మండలంలోని మాన్‌దొడ్డిలో స్వయంభూ లక్ష్మి మాధవ స్వామి జాతర సందర్భంగా శనివారం కబడ్డీతో పాటు ఆయా క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్ వేసి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఆయన క్రీడాకరులను పరిచయం చేసుకున్నారు. రోజువారి భాగంలో ఆటలను ఆడటం వల్ల శారీరక మానసిక ఉల్లాసం కలిగి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కబడ్డీ, రన్నింగ్ లాంటి ఆటలు ఆడటం వల్ల రక్త ప్రసరణ బాగా జరిగి అనారోగ్యాలు దరి చేరకుండా చేస్తుందని అన్నారు. జాతరల సందర్భంగా సంప్రదాయ పద్ధతిలో ఆటల పోటీలను ఏర్పాటు చేస్తుండటం చాలా సంతోషకరమని అన్నారు. గ్రామాల్లో జరిగే పోటీలతో నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలని, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుగుణమ్మ, సీతారామి రెడ్డి, సవారి, మన్సూర్, రాజు పాల్గొన్నారు.

ఆయిల్ సీడ్ గోదాం పరిశీలన


శిథిలమైన గోదాంను పరిశీలిస్తున్న బీచ్‌పల్లి ఆయిల్‌మిల్లు డిప్యూటీ మేనేజర్ వెంకటేష్

అయిజ: పట్టణ సమీపంలో శిథిలమైన ఆయిల్ సీడ్ గోదాంను బీచ్‌పల్లి ఆయిల్‌మిల్లు డిప్యూటీ మేనేజర్ వెంకటేష్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయిల్ ఫెడ్ ఎండీ సుధాకర్‌రెడ్డి సూచన ప్రకారం శిథిలమైన గోదాంను సింగిల్‌విండో వారు ఉపయోగించుకునేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. శిథిలమైన గోదాంకు మరమ్మతు చేయించి దానికి చెల్లించాల్సిన అద్దెలో మినహాయింపు చేసుకోవాలని సింగిల్‌విండో అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డికి సూచించారు.

ఐద్వా ఆధ్వర్యంలో గుడిసెల ఎదుట ముగ్గులు

అమరచింత: పట్టణంలోని దుంపాయికుంటలో కొనసాగుతున్న గుడిసెల పోరు వద్ద మహిళలు సంక్రాంతిని పురస్కరించుకొని గుడిసెల ఎదుట రంగుల ముగ్గులను వేశారు. ఈమేరకు ఐద్వా జిల్లా నాయకురాలు అనంతమ్మ మాట్లాడుతూ 125 రోజులుగా నిరుపేదలు ఇంటి స్థలాల కోసం గుడిసెలు వేసుకొని అక్కడే నివాసం ఉంటూ నిరసన కార్యక్రమాలు తెలుపుతున్నా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా మహిళలు గుడిసెల వద్దనే సంక్రాంతిని జరుపుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆకాశవేణి, పద్మ, రేణుక పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఏర్పాటు



పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని వెంకటాపురంలో బూత్‌కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వనపర్తి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ గుడెం ఎల్లస్వామి హాజరై బూత్‌కమిటీ అధ్యక్షుడిగా రంజిత్ కుమార్, ఉపాధ్యక్షుడిగా రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుడిసె రామును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దేవినేని శ్రీనివాస్, కోకన్వీనర్ గుడిసె ధర్మ, ఈరపాగ కృష్ణ, కృష్ణ, దేవదాసు, పవన్, చరణ్, మహేష్, విశ్వాస్, శంకర్, శేఖర్ ఉన్నారు.

హోరాహోరీగా కబడ్డీ టోర్నీ


ఎర్రవల్లిలో బహుమతులను అందజేస్తున్న నాయకులు

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని ఎర్రవల్లిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోతు శంకరమ్మ సేవాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నీ శుక్రవారం అర్ధరాత్రి వరకు హోరాహోరీగా సాగింది. రెండు రోజుల పాటు నిర్వహించిన టోర్నీలో మొత్తం 68 కబడ్డీ జట్లు పాల్గొన్నాయి. రసవంతరంగా సాగిన పోటీల్లో మొదటి విజేతగా కంచిరావుపల్లి రూ.25,116లు, రెండో విజేతగా మూలమళ్ల రూ.15,116లు, మూడో విజేతగా రాజోలి రూ.10,116, నాల్గవ విజేతగా రాజోలి రూ.5,116లు బహుమతులు గెలుపొందాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, కేంద్ర సినిమాటోగ్రఫీ మెంబర్ గీతామాధురి, నడిగడ్డ రైతు హక్కుల పోరాట సమితి చైర్మన్ రంజిత్ కుమార్, సర్పంచ్ జోగుల రవి హాజరై పోటీలను తిలకించారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, మధుసూదన్‌గౌడ్, నాగరాజు, దశరథంసాగర్, అబ్దుల్లా, సంపత్, అంజి, రాజేష్, అశోక్, యాదగిరి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

మానవపాడు: క్రీడలు మానసిక, శరీరక ఉల్లాసన్ని ఇస్తాయని సర్పంచ్ విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని బోరవెల్లిలో క్రికెట్ పోటీలను చెన్నకేశవస్వామి జాతర సందర్భంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ హరిచంద్రరెడ్డి పాల్గొన్నారు.


బోరవెల్లిలో బహుమతులను అందిస్తున్న సర్పంచ్ విజయ్‌కుమార్

వాలీబాల్ పోటీలు ప్రారంభం


అరగిద్దలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గట్టు: మండలంలోని ఆరగిద్దలో శనివారం వాలీబాల్ పోటీలను పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. సంక్రాంతి, వీరాంజనేయ స్వామి జాతర సందర్భంగా గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్, రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి జట్టులోని క్రీడాకారులు గెలుపు కోసం పోరాడాలి కానీ.. స్నేహపూర్వక వాతావరణం విడవొద్దని సూచించారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటుగా శారీరక వ్యాయామం లభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ వాహబ్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు అంగడి బస్వరాజు, రామునాయుడు, బజారి, జయన్న, వీరేష్, పురుషోత్తంరెడ్డి, రఘుగౌడ్, నర్సింహులు, తిప్పన్న, గూడుసాబ్, శ్రీనివాసులు, రాంరెడ్డి, వెంకటన్న, నవీన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివాంజనేయస్వామి ఉత్సవాలు


వావిలాలలో భజన పోటీల్లో పాల్గొన్న బృందం సభ్యులు

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని వావిలాలలో శివాంజనేయస్వామి ఉత్సవాలు శనివారం వైభవంగా కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు ఉపనయనసేవ పూజలను వేదమంత్రాల మధ్య అర్చకులు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో భజన పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ఆలయ కమిటీ సభ్యులు బహుమతులను అందజేశారు. 15న బ్యాండు, 16న పాలపండ్ల బండలాగుడు, 17న క్యాటగిరి బండలాగుడు, 60, 90, 120, 140 కేజీల చందరాళ్లు, ఇసుక సంచి ఎత్తు పోటీలు, 18న సీనియర్ విభాగం బండలాగుడు పోటీలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఆదిశిలాక్షేత్రంలో భక్తుల ప్రత్యేక పూజలు

మల్దకల్: ఆదిశిలా క్షేత్రమైన స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సంక్రాంతి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయాన్నే భోగి మంటలు వేసిన అనంతరం భక్తులు ఆలయాలకు చేరుకొని అభిషేకాలు చేశారు. ఈసందర్భంగా అర్చకులు రమేషాచారి, మధుసూధానాచారి అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా సద్దలోనిపల్లి కృష్ణ స్వామి, కుర్తిరావుల చెర్వు గట్టు తిమ్మప్ప, శేషంపల్లి శివసీతా రామస్వామి, చర్లగార్ల పాడు వెంకటేశ్వర స్వామి, పాల్వాయి అడవి ఆంజనేయ స్వామి, అమరవాయి చింతలామునినల్లారెడ్డి స్వామి వార్ల ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యశ్చంద్రారెడ్డి, అర్చకులు రవిచారి, ధీరేంద్రదాసు, చంద్రశేఖర్‌రావు, నాగరాజుశర్మ, అరవిందరావు తదితరులు పాల్గొన్నారు.